
హిందీనగర్‌లో ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, ఎస్ఐ సాయితేజరెడ్డి


బర్తన్‌బజార్‌లో బజ్జుగోప్, విజయ్ యాదవ్


కార్వాన్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అమర్‌సింగ్, అసోసియేషన్ ప్రతినిధులు


భగవాన్‌బాద గణపతి పూజల్లో మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్, పవన్ సింగ్


దక్షిణ మండలం అదనపు డీసీపీ షేక్ జహంగీర్‌ను సత్కరిస్తున్న రాకేష్ తివారీ, శశాంక్ తివారీ


మాలకుంటలో.. రాష్ట్ర ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్


మాతా మాణికేశ్వరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

గణపయ్యా..
దీవించయ్యా..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం గణపయ్యకు మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


ఎస్సార్టీ కాలనీలో..


సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


జంగమ్మెట్‌లో.. ఆర్.గోవర్ధన్ గౌడ్


సంగం ఆలయంలో సిద్ధిబుద్ధి సమేత వినాయకుని పూజల్లో రాహుల్‌దాస్ బాబా


అశోక్‌నగర్ పార్వతీ బాల గణేష్ మండపంలో..


శివసాయినగర్ కాలనీలో..


హనుమాన్ గణపతి మండపంలో.. బెజిని లలితా దేవి, సునీత పవర్, మహాలక్ష్మి, విజయలక్ష్మి షిండే


షేక్‌పేట్‌లోని మారుతీనగర్‌లో..


కార్వాన్ శివశంకర క్రాంతి సేవా సమితి వినాయక మండపంలో బీజేపీ నాయకుడు అమర్‌సింగ్..


మల్లేపల్లి కా మహారాజా విగ్రహాన్ని సందర్శించిన కావ్యారెడ్డి


గీతానగర్‌లో..


ఇస్సామియాబజార్ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


గోషామహల్ కాంగ్రెస్ కార్యాలయంలో.. నందకిశోర్ వ్యాస్, పప్పుమాత్రలే, శంకర్ సింగ్ జమేదార్


మంగళ్‌ముఖి హనుమాన్ ఆలయం వద్ద..


హనుమాన్‌నగర్‌లో..

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి


మహ్మద్ నజీబ్‌తో హెహసాన్ ఫారూఖీ

గోల్కొండ: పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సున్నీ దావత్ ఇస్లామి అధ్యక్షుడు హెహసాన్ ఫారూఖీ అన్నారు. శనివారం ఆయన టోలిచౌకీలోని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో మిలాద్ ఉల్ నబీ పండుగ ఏర్పాట్లపై మాట్లాడారు. ప్రవక్త మహ్మద్ జన్మదినాన్ని సకల ముస్లింలు మిలాద్ ఉన్ నబీ పేరిట జరుపుకుంటారన్నారు. అయితే మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహ్మద్ నజీబ్, ఎంజేపీ కంపెనీ చైర్మన్ మహ్మద్ గౌస్ తదితరులున్నారు.

ముఖ్యమంత్రికి ఆహ్వానం



అబిడ్స్: గణేష్ ఉత్సవాలకు రావాలని గ్రేటర్ కాంగ్రెస్ నాయకుడు విజయకుమార్ చౌదరి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బేగంబజార్ రంగిన్ వ్యాయామశాల గణేష్ ఉత్సవాలకు, గణేష్ నిమజ్జనానికి హాజరుకావాలని శనివారం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు విజయకుమార్ చౌదరి తెలిపారు.

స్వచ్ఛత వైపు భారత్ అడుగులు: ఈటల రాజేందర్


సీఆర్‌పీఎఫ్ గేట్ వద్ద చీపురుతో ఊడ్చుతున్న ఎంపీ ఈటల రాజేందర్

చాంద్రాయణగుట్ట: భారతదేశం స్వచ్ఛత వైపు అడుగులు వేస్తుందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. 'స్వచ్ఛతా హి సేవా'కార్యక్రమంలో భాగంగా చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్‌లో శనివారం చేపట్టిన స్వచ్ఛ ర్యాలీని ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..140 కోట్ల భారీ జనాభా కలిగిన మన దేశంలో ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించాలనే ఉద్దేశంతో మోదీ ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపస్ ఆవరణలో చీపురుతో ఊడ్చారు. సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టర్ ఏడీజీ రవిదీప్ సింగ్, డీఐజీ ఉదయ్ భాస్కర్ భల్లా, జవాన్లు పాల్గొన్నారు.

'ఇస్లాం మతం శాంతిని బోధిస్తుంది'



గోల్కొండ: ఇస్లాం మతం శాంతిని బోధిస్తుందని అఖిల భారత కీరత్ కమిటీ అధ్యక్షుడు మౌలానా కారీ సయ్యద్ మతీన్ అలీషా ఖాద్రీ అన్నారు. శనివారం ఎండి లైన్స్ చౌరస్తా వద్ద జరిగిన మిలాద్-ఉన్-నబీ కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రవక్త మహ్మద్ ప్రపంచానికి శాంతి కపోతం లాంటివారని ఆయన బోధనలు నేటికి ఆచరణీయమన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఒక ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్, ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షులు మహ్మద్ గౌస్, అజీజ్‌ఖాన్ పటాన్, కారీ నూర్ అలీషాఖాద్రీ తదితరులున్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న కృష్ణ తదితరులు

అఫ్జల్‌గంజ్: జీహెచ్ఎంసీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని ఘనంగా సత్కరించి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ..దీర్ఘకాలంగా ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ..ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నా, శేఖర్, అశోక్, రాజు పాల్గొన్నారు.

పేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందాలి


సమావేశంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య తదితరులు

సుల్తాన్‌బజార్: పేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినప్పుడే అభివృద్ధిలో ముందుకెళ్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం ఉస్మానియా మెడికల్ కళాశాలలో నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాథలాజిస్ట్, మైక్రో బయోలజిస్ట్ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక సమావేశానికి ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తాను ఉస్మానియా మెడికల్ కళాశాల విద్యార్థిగా చదువుకొని ప్రస్తుతం ఎంపీగా సమావేశానికి రావడం, అందరిని కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే పార్లమెంట్‌లో మొట్టమొదటి పాథలజిస్ట్ డాక్టర్ ఎంపీగా ఉండడం గర్వంగా ఉందన్నారు. పాథలాజీ అనేది భిన్నమైన సబ్జెక్ట్ అన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా మహిళలకు, గర్భిణులకు న్యూట్రీషియన్ కిట్స్, విద్యార్థినులకు హైజెనిక్ కిట్స్‌తో పాటు విద్య, వైద్య పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో పాథాలజిస్టులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.

క్రీడాకారులకు అభినందనలు


క్రీడాకారులు సంయుక్త, కౌశిక్

గౌలిపురా: ఇటీవల జర్మనీ దేశంలో నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ వరల్డ్ ఔట్ డోర్ చాంపియన్‌షిప్, ఓపెన్ క్లబ్ కాంపిటేషన్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి క్రీడాకారులు సంయుక్త, కౌశిక్ సత్తాచాటి మెడళ్లు సాధించారు. ఓల్డ్‌సిటీ ఈజ్ గోల్డ్ సిటీ అని టగ్ ఆఫ్ వార్ క్రీడాకారులు సంయుక్త, కౌశిక్ మరోసారి నిరూపించారు. గౌలిపురాలోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శిక్షణ పొందిన సంయుక్త, కౌశిక్ ఈ పోటీల్లో పాల్గొని భారతదేశం 10వ స్థానంలో నిలిచింది. ఓపెన్ క్లబ్ కాంపిటేషన్‌లో 5వ స్థానంలో నిలిచింది. తెలంగాణ నుంచి కౌశిక్, సంయుక్త మెడల్ సాధించారు. ఈ మేరకు పలువురు వారిని అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గోల్కొండ: సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో వివిధ డివిజన్ల నుంచి వచ్చిన వారిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల వారి సమస్యలను విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన అన్నారు. డ్రైనేజీ, తాగునీటి సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తుంటాయని అయితే వాటిని వెంటనే పరిష్కరిస్తూ ఆ సమస్యలు మళ్లీ తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నానన్నారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, మజ్లిస్ టోలిచౌకీ డివిజన్ అధ్యక్షుడు హారూన్‌ఫరాన్ తదితరులున్నారు.

యువకుడి మృతికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని ఆందోళన

చాంద్రాయణగుట్ట: తన కుమారుడిపై దాడి చేసి.. ఆత్మహత్య చేసుకునేలా బెదిరించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఓ తల్లి ఛత్రినాక పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళనకు దిగింది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. లాల్‌దర్వాజా పత్తర్ కీ దర్గా ప్రాంతానికి చెందిన అనిల్(35) జీహెచ్ఎంసీలో కామాటీగా పని చేస్తున్నాడు. మూడు రోజుల క్రితం 11న అనిల్‌ను పరిచయస్థుడైన మహేష్ అనే వ్యక్తి తన కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడంటూ తీవ్రంగా కొట్టాడు. ఈ విషయమై భయాందోళనకు గురైన అనిల్ తాను ఉరిపెట్టుకొని చనిపోతున్నానంటూ మేనల్లుడుకి వాయిస్ మెసేజ్ పెట్టాడు. అనంతరం ఇంట్లో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా అనిల్ చావుకు కారణమైన మహేష్‌తో పాటు మరో ఇద్దరిని వెంటనే అరెస్ట్ చేయాలని ఠాణా వద్ద ఆందోళనకు దిగారు. అరెస్ట్ చేస్తామని పోలీసులు సముదాయించారు.

తెలంగాణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి


స్విమ్మింగ్ క్రీడాకారులతో ఉమేష్ తదితరులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని టీఎస్ఏ కార్యదర్శి ఉమేష్ అన్నారు. ఈ నెల 18 నుంచి కేరళ రాష్ట్రంలో జరుగనున్న 77వ సీనియర్ జాతీయ స్విమ్మింగ్ టోర్నమెంట్‌లో తెలంగాణ తరఫున హాజరుకానున్న క్రీడాకారులను శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలికల టీమ్ క్యాప్టన్ సంజన, బాలుర టీమ్ క్యాప్టన్ రోహన్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సంతోష్‌నగర్: నందమూరి తారక రామారావు కళా మందిర్‌లో శనివారం సంతోష్‌నగర్ వేంకటేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ నల్లదీగల శ్రీనివాసాచార్యులకు మెమోంటో, శాలువాతో డాక్టర్ ఎల్లా వెంకటేశ్వర్ రావు అర్చక సన్మానం చేశారు.